శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జీజీహెచ్‌లో సుభోజనాన్ని ప్రారంభించిన ఆదాల



**నెల్లూరు ఆగస్టు 19, ప్రభాతవార్త-వైద్యం** దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసు పత్రిలో హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుభోజనం కార్యక్రమాన్ని శనివారం నెల్లూరు పార్లమెంటు సభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ హరి నారాయణ్, హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ అధ్యక్షుడు వంశీధర్‌దాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ పేద రోగుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## వాలంటీర్ల కుటుంబాలకు అండగా జగనన్న ప్రభుత్వం

**మర్రిపాడు, ఆగస్ట్19ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ స్వచ్ఛందంగా విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తూ మృతిచెందిన కప్పలబాబు కుటుంబానికి సిఎం సహాయనిధి నుండి మంజూరైన 5లక్షల రూపాయల చెక్కును శనివారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో అందజేశారు. వాలంటీర్లు గౌరవవేతనం అందుకుంటూ స్వచ్ఛందంగా సేవచేస్తున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృషకి తీసుకెళ్ళి పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందుతున్న వాలంటీర్ల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సూర్య ప్రభ వాహనసేవపై వెంకయ్యస్వామి దర్శనం



**వెంకటాచలం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రెండవ రోజు సూర్య ప్రభ వాహన సేవపై వెంకయ్య స్వామి ఉంచి ప్రత్యేక పూలతో అలకరించి మేళా, తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వెంకయ్య స్వామిని గోలగమూడిలో ఊరేగింపు నిర్వహించారు. వివో భాలసుబ్రహ్మణ్యం కమిటి సభ్యులు అందరుచ కలిసి స్వామికి గుమ్మడి కాయలతో కర్పూర నీరాజనం సమర్పించారు. దారిపోదువునా ఓం నారయణ,, ఆది నారాయణ అంటు భక్త జననడుమ స్వామిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అదిక సంఖ్యలో మహిళలు వెంకయ్య స్వామికి టెంకాయలు సమర్పించి స్వామిని దర్శించుకున్నారు. సూర్య ప్రభ సేవకు ఉభయ కర్తలుగా సన్నారెడ్డి కృష్టారెడ్డి, నాయడుపేట, వ్యవహరించారు ఉత్సవ ముందు చిన్నారు కోలాటాలతో అందరిని అలరించారు . మద్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

**చంద్ర ప్రభ వాహన సేవ**

ఆరాదన ఉత్సవాల్లో భాగంగా చంద్ర ప్రభ వాహన సేవ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ కాంతులు నడుమ వెంకయ్యస్వామిని చంద్ర ప్రబ వాహనసేవపైఉంచి గ్రామంలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఉభయకర్తలుగా అల్తూరి గిరిష్‌రెడ్డి, లత, మహేష్‌రెడ్డి, రాదిక, వ్యవహరించారు. వెంకయ్య స్వామిని దర్శించుకునేందుకు అదిక సంఖ్యలో భక్తులు గోలగమూడి చేరుకున్నారు. ఆరాధన మహోత్సవాల్లో నేడు, ఉదయం హనుమంత వాహన సేవ, ఉభయకర్తలుగా సూదలగుంట నాగార్జున్‌రావు, ప్రేమలత, ఇందుకూరుపేట,, రాత్రి హంస వాహన సేవ ఉభయకర్తలుగా మోచర్ల మదు, ఉప్పల మోహన్, నల్లగుండ్ల గాంధీ వ్యవహరించున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకయ్య స్వామిని గ్రామంలో ఉత్సవం నిర్వహించారు.

## వైభవంగా శ్రీగంగా అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి సన్నిధిలో మహాకుంభాబిషేకం ప్రారంభం



**బుచ్చి ఆగష్టు 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో పురాణ చరిత్ర కలిగిన శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి సన్నిధిలో శనివారం నుండి మహాకుంభాభిషేకం వేడుకలు ప్రారంభం అయ్యాయి. శనివారం ఉదయం విఘ్నేశ్వరపూజ, శైవశుద్ధి, మహా పుణ్యాహవాచన, పంచగవ్య ప్రాసన, రక్షావిధి, దీక్ష స్వీకరణ, శాలబలి, యాగశాలప్రవేశం, అస్ర _ రాజార్చన, అఖండస్థాపన, యంత్రయంత్రానుష్టానుములు ప్రారంభంచడం జరిగింది. లాగే శిఖర కలశ స్నపనము, మహానివేదన, మంగళహారతి, తదుపరి తీర్ధ ప్రసాదవితరణ, విఘ్నేశ్వ రపూజ, పూణ్యాహావాచన, పంచగవ్యప్రోక్షణ, మృత్సం గ్రహణం, అంకురారోపణ, వాస్తుపూజ, వాసు _హోమం, వాస్తుబలి, వాస్తు పర్యగ్నికరణ, అగ్నిముఖం, ద్వాదశపాత్రప్రయోగం, లక్ష్మీగణపతి హోమం, ఆవరణహోమం, మూర్తి హోమం, మహానివేదన, మంగళహారతి, తదుపరి తీర్ధ ప్రసాద వితరణ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## ఇల్లు లేని పేదలు ఉండకూడదు



**వెంకటాచలం ఆగష్టు 19 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదని ప్రతి ఒక్కరి ఇల్లు నిర్మించాలనే అలోచనతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో జగనన్న లేవుట్‌లను ఏర్పాటు చేసి గృహలను నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని వెంకటాచలంలోని జగనన్న లేవుట్‌ను శనివారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యలయంలో గిరిజనలకు ఇంటి నిర్మాణానికి 15 వేలు రూపాయలు చెక్కలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ గంతో ఇళ్ల స్దలాలు కోసం కార్యలయలు చుట్టు ఎన్ని సార్లు తిరిగిన ఇళ్ల స్దలాలు ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వ అదికారంలోకి వచ్చిన తరువాత ఎంత మంది అర్హత ఉంటే అంత మంది ఇళ్ల స్దలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. వెంకటాచలంలో కోట్లాది రూపాయలు విలువ చేసే భూములల్లో పేదలకు ఇళ్ల స్దలాలకు ఇవ్వడం జరిగిందన్నారు. 108 లబ్దిదారులకు 15 వేలు చోప్పన చెక్కులను మంత్రి లబ్దిదారులకు అందజేశారు. ఖరిదైన స్దలాల్లో పేదలకు ఇళ్ల స్దలాలు ఇస్తే ప్రభుత్వాని మంచి పేరు వస్తుందని కోంత నాయకులు ఇక్కడ ఇళ్ల స్దలాలు ఇవ్వకూడదని కోర్టును అశ్రయించారు. అన్నింటిని అదిక మించి పేదలకు ఇళ్ల స్దలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజనలకు ఎన్ని ఇల్లు నిర్మించుకుంటే అంత మందికి 15 వేలు చోప్పన అందజేశామన్నారు. ఈకార్యక్రములో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, తహాశీల్దార్ కృష్ణ, ఎంపీడివో రమేష్, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య, ఈదగాలి ఎంపీటిసి సభ్యులు వేమారెడ్డి రఘనందన్‌రెడ్డి పాల్గోన్నారు.

## రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో ఆ లక్ష్యం నెరవేరాలంటే సచివాలయాల్లో రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు 1,2 సచివాలయాల ప్రాంతాల్లో శుక్రవారం ఆ యన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావం జవాబుదారీతనం తప్పక ఉండాలన్నారు. స్పందనలో వచ్చే అర్జీలకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడమే కాకుండా వాటిని పరిష్కరించేలా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తిలు ఉన్నారు.

## గడగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్నకు ఘనస్వాగతం



**బుచ్చి ఆగష్టు 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో 12 వార్డు, 13 వవార్డులలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం లభించింది. 12 వవార్డు కౌన్సిలర్ కె.యానాదిరెడ్డి, 13 వవార్డు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ వార్డులలో ఆయన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశంలో ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు గడపగడపకు వెళ్లే కార్యక్రమం చేపట్టలేదని కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం నిర్వహించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒక అద్భుతమని ఆయన కొనియాడారు. జనవరి నుండి పెన్షన్ 3 వేలు అవుతుందని అవ్వా, తాతలకు చెబుతుంటే వారు ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ,తహసిల్దారు సుధీర్ బాబు, ఎంపిడిఒపెంచలశ్యామ్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, మండలా ధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు , నగంరపాలక పంచాయితీ వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ, వైస్ చైర్మన్, షేక్ షాహుల్, నగర అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, రాచూరు సత్యనారాయణ, శ్రీదేవి, ఇన్నమూరి నరసింహరావు, జైరామిరెడ్డి, కావలి వెంకటేశ్వర్లు, తెల్లనాకుల ఆది నారాయణ, రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య, కౌన్సిలర్ కంఠా అనంతమ్మ , వైసిపినాయకులు, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు పాల్గో న్నారు. ఎస్ఐ వీరప్రతాప్ బందోబస్తు నిర్వహించారు.

## నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు లబ్దిదారులు సహకరించాలి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులు నిర్మాణా లు మరింత వేగవంతం అయ్యేందుకు సహకరించాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు అన్నారు. కోవూరు మండలం గాంధీ గిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నింధనలకు లోబడి సాగాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని లబ్దిదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా సంబంధిత గ్రామాల్లోని ఏఈలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి లేఅవుట్‌కు సంబంధించిన లేఅవుట్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, తదితరులు ఉన్నారు. అనంతరం కోవూరు గ్రామ సచివాలయం -3ను ఆయన ఆకస్మికంగా పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి



చేజర్ల, ఆగస్ట్19ప్రభాతవార్త: మండలంలోని కొన్ని గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే ను అధికారులు పారదర్శకంగా త్వరితగతిన నిర్వహించాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కరుణ కుమారి సూచించారు. ఈసందర్భంగా శనివారం ఆమె చేజర్ల తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే సర్వే వేగవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో క్షుణ్ణంగా ఓట్లు పరిశీలించి స్వచ్ఛమైన ఓటరు లిస్ట్ తయారు చేయాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఓటర్ సర్వేను బిఎల్‌ఒలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలు తక్షణం పరిష్కరించేలా చూడలాన్నారు. చిత్తలూరు సచివాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో పెండింగ్ లేకుండా అర్జీలు పరిష్కరించాలన్నారు. సిచవాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని పరిపాలిస్తున్న సియం జగన్



**కావలి, ఆగస్టు 19 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని పాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 22వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ గంధం ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి గంధం నాయకత్వంలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ వార్డులోని గడపగడపకు వెళ్లి సియం జగన్ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి సియం రూపొందించిన కరపత్రాల్ని అందజేశారు. ఎవరికి ఏ సమస్యలు వున్నా తన దృష్టికి తేవాలన్నారు. పార్టీలకతీతంగా, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు చేపడతానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. ప్రతి ఇంటిలో ఏదో ఒక పథకం ద్వారా లబ్ధిపొందడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో 20 లక్షల రూపాయలు కేటాయించి అభివృద్ధిని చేపట్టడం జరుగుతుందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నకు అందరం అండగా వుందామన్నారు. ఈ వార్డులో అడుగడుగునా ఎమ్మెల్యేకు ప్రజలు నీరాజనాలు పలు కుతూ హారతులు ఇచ్చారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరిని పేరుపేరున పలకరించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమా ర్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజశేఖర్, వేమిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, మండలి కృష్ణారావు, పెనుమల్లి అశోక్, షేక్ అబ్దుల్లా, తిరివీధి ప్రసాద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి ఎమ్మెల్యేగా గెలిపించండి



**నెల్లూరు ఆగస్టు 19, ప్రభాతవార్త-వైద్యం** మీలో ఒకడిగా నన్ను ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపించండని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాదరాజు గూడూరు ప్రజలను కోరారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని మాదరాజుగూడూరు గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ టీడీపీ జెండా పట్టుకుని సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబునాయుడుని సీఎంగా చేయాలన్నారు. అప్పుడే రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉంటారన్నారు. కష్టకాలంలో నాకు అండగా ఉన్న మిమ్మల్ని మరచిపోనని ఎల్లవేళలా మీ అభ్యున్నతి కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సారంగం గున్నయ్య, సురేంద్రబాబు, ఉప్పు కృష్ణయ్య, బైనబోయిన సుధాకర్, రవి, టి శేఖర్, టి సురేష్, రాజేంద్రప్రసాద్, పి రాము, విజయ్‌కుమార్, కళ్యాణ్, ఆర్ రవి, నవీన్, అశోక్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ వరల్డ్ రికార్డును సాధించిన భవ్యహాసిని



**నెల్లూరు, ఆగస్టు19 ప్రభాతవార్త-విద్య** 14 కిలోమీటర్ల పొడవు కలిగిన అరుణాచల గిరి ప్రదక్షను భరతనాట్యం చేస్తూ కేవలం 3.36 గంటల్లో పూర్తిచేసిన నగరంలోని స్థానికి అవెన్యూ పాఠశాలలో 8వ తరగతి చవుతున్న భరతనాట్యకళాకారిని నల్లంగు భవ్యహాసి నోబెల్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఇంత క్లిష్టతరమైన పనిని సుసాధ్యం చేసినందుకుగాను ఈ అవార్డు దక్కింది. శనివారం నగరంలోని స్థానిక పాఠశాలలో ప్రిన్సిపాల్ మీరా ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌లు భవ్యహాసిని ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యార్థిని భవ్యహాసిని ప్రపంచ రికార్డు సాధించటం గర్వకారణమన్నారు. ఇతే కాకా గతంలో మరో ప్రపంచ అవార్డును కూడా సొంతం చేసుకుందన్నారు. భవ్యహాసినిక రానున్న రోజుల్లో అన్నీ విధాల సహాయ సహకారానలు మేనేజ్‌మెంట్ అందించేదుకు సిద్దంగా ఉందన్నారు. భవ్యహాసిని తల్లిదండ్రులు చెంచులక్ష్మీ, సునీల్ కుమార్‌లు మాట్లాడుతు తమక కుమార్తెకి నాట్యం మీద ఉన్న మక్కును గుర్తించి నగరంలోని స్థానిక కళాదీప్తి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్పించటం సర్టిఫికేట్ కోర్సు పూర్తిచేయించటం జరిగిందన్నారు. గత పది నెలలుగా తమ కుమార్తె అన్నీ ప్రముఖ దేవాలయ్యాల్లో నిర్విరామ నృత్య ప్రదర్శనలు గావించి అందరి మన్ననలు అందు కుం దన్నారు. తన కఠోర సాధనను శివునికి అర్పిం చేందుకు జులై23న 14 కిలోమీటర్లు కలిగిన అరుణాచల గిరి ప్రదక్షణను నిర్విరామంగా నృత్యం చే స్తూ 3.36 గంటల్లో పూర్తిచేసిందన్నారు. ఇందుకు గాను తమ కుమార్తైకు నోబెల్ వరల్డ్ రికార్డు రావటం జరిగిందని, ఇది తమకెంతో సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో తమ కుమార్తె మరిన్ని విజయాలు, అవార్డులు అందుకోవాలని కోరా

## బోగోలులో మండల మీట్

**బిట్రగుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడంతో పాటు పలు సమస్యలను చర్చించారు. సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఉన్నతాధికారుల ఆమోదం కోసం కొన్ని తీర్మానాలు కూడా చేసినట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, తహశీల్దార్ హేమంత్‌కుమార్, మండల పరిషత్ పాలనాధికారి ఆర్.గోవిందరావు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వాలంటీర్లతో మేకపాటి సమావేశం

**ఉదయగిరి ఆగస్టు 19 ప్రభాత వార్త** ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో ఉదయగిరి సమన్వయకర్త మేక పాటి రాజగోపాల్‌రెడ్డి విస్తృత పర్యటన చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఉదయగిరి పట్టణంలోని ట్యాం కు బండ్ ఆనకట్ట పనులను పరిశీలించారు. పనులలో నాణ్యత లోపించకుండా దృడంగా ఉండేలా చూడాలని జలవనరుల శాఖ అధికారులతో కలిసి ఆనకట్ట నిర్మాణానికి సంబందించినన మ్యాప్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే నవంబర్‌లోపు ఆనకట్ట పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. అనంతరం స్త్రీశక్తి భవన్‌లో జరిగిన మండలంలోని 12 సచివాలయాలకు సంబందించిన వాలంటరీలు సచి వాలయాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రభు త్వానికి పట్టుకొమ్మలు వాలింటరీలేనని వాలింటర్ల జీతం పెంపుకొరకు ప్రయత్నిస్తామని తెలిపారు. వాలింరీల వ్యవస్థ మన రాష్ట్రంలో చాలా కీలకమని ఇంతకు ముందు ఏదైనా సమస్య ఉంటే నాయకుల చుట్టు అధి కారుల చుట్టు కాళ్ళు అరిగేలా తిరిగే వారని నేడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. వాలింటరీల జీతం తక్కువ అని బాదపడవద్దని రాబోయే రోజులలో జగన్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే వాలంటర్లు జీతం పెంపు ఖచ్చితంగా జరుగుతుందని తెలిపారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కర్ని ఆదుకొని సంక్షేమపథకాలు లబ్దిదారులకు చేరే విదంగా కృషి చేసిన ప్రతి వాలింటరీ ప్రభుత్వానికి పునాదులని ఆయన తెలిపారు. ఈనాలుగు సంవత్సరాలలో మండలంలోని 12 సచివాలయాలకు సుమారు 100 కోట్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెందుతుందని తెలిపారు. 2024లో వైఎస్ జగన్ ము ఖ్యమంత్రి అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు ప్రసాద్ చెల్లిలి వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా వదువును ఆశీర్వదిం చా రు. యువనాయకుడు అభినవరెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జున, మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, నరసయ్య, తాజు ద్దీన్, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.



## బోగోలులో మాలేపాటి పరామర్శలు

**బిట్రగుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో శనివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పలువురిని పరామర్శించారు. కప్పరాళ్ళ తిప్పలో ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న పందిపాటి శేఖర్, అనారోగ్యంతో బాధపడుతున్న మేకల అమూల్యను పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ స్వర్గీయ బుర్రి రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, లక్కాకుల మాధవరావు, మస్తాన్‌నాయుడు, గరిపినేని నాగరాజు, అరుణమ్మ, చల్లా క్రాంతికుమార్, మేకల డానియేల్, పి.మనోజ్, మేకల ఇమ్మానియేల్ తదితరులు వున్నారు.



## తిప్పలో ఉచిత నేత్ర వైద్యశిబిరం



**బిట్రగుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప తెలుగు బాప్టిస్టు చర్చి నందు శనివారం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన కేంద్రం, స్వర్ణ భారత్ ట్రస్ట్ నేత్ర వైద్య కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 70 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వ హించి 30 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశా రు. ఎంపికైన వారికి నెల్లూరు స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్వర్ణ భారత్ ట్రస్ట్ నిర్వాహకులు, ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

## గౌతు శివాజీ, వెంకన్న చౌదరిలను కలిసిన యంయస్ గౌడ్

**కావలి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు స్వర్గీ య సర్దార్ గౌతులచ్చన్న వారసులు గౌతు శివాజీ, గ్లో సంస్థ వ్యవస్థాపకులు వెంకన్న చౌదరిలు శనివారం కా వలి పట్టణంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్బంగా గౌడ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు, కావలి మండల గౌడ సంఘం యువత నాయకులు యం.యస్.గౌడ్ వారిని మర్యాదపూ ర్వ కంగా కలిశారు. అనంతరం నెల్లూరు జిల్లాలో, కావలి మండలంలో గీత కార్మికులు పడుతున్న ఇబ్బందులు గురించి వారితో చర్చించారు. కావలి రూరల్ మండల గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.



## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు


**వరికుంటపాడు, ఆగస్టు 19 ,ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది విధులల్లో అలసత్వం వహిస్థే కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఓ విజయ్ భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని రామాపురం, తిమ్మారెడ్డిపల్లి గ్రామ సచివాలయాలను ఎంపిడిఓ విజయ్‌భాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పక ఆన్‌లైన్ నందు హాజరును నమోదు చేయాలన్నారు. వారి వారి శాఖలకు సంబందించిన రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వేళలు పాటించి ప్రజలకు సేవలందించాలనీ, విధులల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు ప్రభుదాస్, బి.హరి సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ఉపఎన్నికల్లో తెదేపా విజయం

**కందుకూరు ఆగస్టు 19, ప్రభాతవార్త** : కందుకూరు నియోజకవర్గంలో రెండు చోట్ల పంచాయతీలకు ఉప ఎన్నికలు జరగగా రెండు చోట్ల టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు. దీంతో టీడీపీ కార్యకర్తలు, అభిమానుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. లింగసముద్రం మండలం చిన్నపవని పంచాయతీలో 2వార్డుకు ఉప ఎన్నికలో పారా కోటేశ్వరమ్మ 53ఓట్లుతో గెలుపొందింది. అదేవిధంగా ఉలవపాడు మండలం ఆత్మకూరు పంచాయతీ 5వవార్డు అభ్యర్దిగా చిరుతోటి కోటేశ్వరరావు 2ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా తెదేపా ఇన్‌చార్జిఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గెలుపుకోసం కృషిచేసినా ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## చెంగాళమ్మ ఆలయంలో పసుపులేటి దంపతులు ప్రత్యేక పూజలు

**కావలి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర బిసి నేత పసుపులేటి సుధాకర్, ఆయన సతీమణి సుగుణమ్మ దంపతులు శనివారం సూళ్ళూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. బిసి సంక్షేమ సంఘం కావలి నియోజకవర్గ అధ్యక్షులు పంది పెనుగొండయ్య గౌడ్, గండికోట కృష్టయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, రాయ్ మస్తానయ్య, ప్రసాద్, గుంజి శీనయ్య, పెంచలకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 21వ తేది చేపడుతున్న మహాధర్నాను విజయవంతం చేయాలి

**కావలి, ఆగస్టు 19 ప్రభాతవార్త** శంభుని కాపులకు ఎస్సీ హోదాతో ఎస్టీ సర్టిఫికేట్లు ఇవ్వడం చట్టవిరుద్ధమని ఈ చర్యని నిరసిస్తూ ఈ నెల 21వ తేది కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులపై వత్తిడి తెచ్చి ఈ కులస్తులకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇప్పించాలని చూడడం మంచిపద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే చర్యల్ని నిరసిస్తూ కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపడుతున్న మహాధర్నాలో అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ జిల్లాలోని తీర ప్రాంత గ్రామాలలో అక్కడక్కడ శంభుని కాపులు వుండేవారన్నారు. మద్రాసు నుండి తీర ప్రాంతాలకు వచ్చి వున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో మూడు గ్రామాలలో ఈ కులస్తులు వున్నారన్నారు. జీవో నెం.25 ద్వారా ఎస్సీ సర్టిఫికేట్లు పొందడం జరిగిందన్నారు. ఉద్యోగాలు కూడా పొందారన్నారు. హైకోర్టులో సమగ్ర విచారణ జరిపించి ఆ జీవోను ఎత్తివేయడం జరిగిందన్నారు. ఆ నియామకాలు కూడా రద్దు చేశారన్నారు. శంభుని తెగలకు ఎలాంటి అంటరానితనం, సామాజిక రంగాలలో ఎలాంటి వెనుకుబాటుతనం లేదన్నారు. అలాంటి వారికి ఎస్సీ హోదాతో సర్టిఫికేట్లు ఇవ్వడం తగదన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు కొట్టి పారేసిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీర ప్రాంత గ్రామాలలో పర్యటించి వారికి గతంలో రద్దు చేసిన వాటిని పునరుద్దరిస్తామని చూడటం మంచిదికాదన్నారు. కలెక్టర్, ఆర్డీవోలతో మాట్లాడటం జరిగిందని హైకోర్టులో కూడా పిటీషన్ వేశామన్నారు. గతంలో కూడా ఒక శాసనసభ్యుడు ఇలా చేసి అభాసుపాలయ్యాడన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దళితులైన మాల, మాదిగల నోరు కొట్టడం మంచిదికాదన్నారు. శంభుని కులస్తులకు తీర ప్రాంత గ్రామాలలో మంచి ఆర్ధిక బలం వున్న వారికి సర్టిఫికేట్లు ఇస్తామనడం కులంలో చిచ్చుపెట్టడమేనన్నారు. కాపులకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇవ్వకుండా రాజ్యాంగపరంగా, చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో జి.అశోక్, యం .మోహన్‌రావు, జరుగుమల్లి విజయరత్నం, నారుబోయిన లక్ష్మయ్య, చౌటూరి వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.



## 23వ డివిజన్‌లో నా భూమి- నాదేశం కార్యక్రమం

**నెల్లూరు సిటీ, ఆగస్టు 19, ప్రభాతవార్త** ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ 23వ డివిజన్ పడారుపల్లి పార్కులో కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నా భూమి- నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ రక్షణ కోసం సేవలందించిన పలువురు మాజీ సైనికులను ఎంపీ ఘనంగా సన్మానించారు. పార్కులో మొక్కలు నాటారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ దేశ రక్షణలో భాగమైన సైనికులను స్మరించు కుంటూ సన్మానించుకోవడం దేశానికే గర్వకారణం అని తెలిపారు. దేశం వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. 2047 నాటికి అభివృద్దిలో నాలుగో స్థానంలో ఉన్న మనం మొదటి స్థానానికి రావాలని ఆకాం క్షించారు. ముఖ్యంగా భారతదేశం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు పొందడానికి నాయకులు, త్యాగధనులు తమ జీవి తాలను అర్పించారని గుర్తు చేశారు. వారిని స్మరించుకోవడం, భావితరాలకు తెలపడం, సరిహద్దు పరిరక్షణలో పనిచేసిన సాయుధ వీరులను సత్కరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. అదే విధంగా అమర వీరుల కుటుంబాల్ని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్‌ను కోరారు. నాభూమి- నాదేశం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డిని అదే విధంగా కార్పొరేషన్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, వైసీపీ మహిళా అధ్యక్షురాలు కార్పొరేటర్ మొయిళ్ళ గౌరీ, విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు నూనె మల్లిఖార్జునయాదవ్, పలువురు సీనియర్ నేతలు, కార్పొరేషన్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం..

**తోటపల్లిగూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త** వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని మండల దళిత నేతలు పేర్కొన్నారు. మండలంలోని వీలుకానిపల్లి గ్రామంలో శనివారం తెలుగుదేశం దళిత నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వై సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, ఒక్క సీసీ రోడ్లు తప్ప మిగతా విషయాల్లో అతిగతి లేదన్నారు. మీరు బుచ్చిలో ఉం టూ ఊరి అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు ఎద్దేవ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులు లేవని, ఈ వైకాపా పాలనలోనే అవినీతి అక్రమాలు చోటు చేసుకుం టున్నాయన్నారు. మేము ఇది వరకు నిర్వహించిన మీడియా సమావేశంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, దూరమైన అభివృద్ధి గురించి, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లింపు గురించి తప్ప ఎవరిని ఉద్దేశించి విమర్శించలేదని వారు తెలిపారు. మల్లిఖార్జునపురంలో చల్లా యానాదులు నివాసాలు లేక దుర్భర జీవితం గడుపుతుంటే వారికి చెందాల్సిన ఇళ్లను బయట వ్యక్తులకు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఇంలాల చైతన్య, కొణతం రఘుబాబు, సూరకత్తి శ్రీనివాసులు, ఊటుకూరు అవినాష్, మధు, గద్ది శ్రీహరి, చింత సీతారామయ్య, ఊటుకూరు అవినాష్, పాముల శాంతి వర్ధన్, కోటేశ్వరరావు, నాసిన గిరీష్, కుమార్, దారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సింహవాహనంపై దర్శనం ఇచ్చిన మహాలక్ష్మీ అమ్మవారు

**తోటపల్లిగూడూరు, ఆగస్టు19, ప్రభాతవార్త** మండలంలో ఈదూరుగ్రామంలో శ్రీ మహా లక్ష్మీ దేవి ఉత్సవం శని వారం వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహి స్తున్నట్లు దేవస్థానం ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అభిషేకాలు లక్ష్మీ సహస్రనామ పూజ లు ఉదయం 10గంటల నుంచి అమ్మ వా రిని హం స వాహనంపై తప్పెట్లు తాళాలు కోలాటాల నృ త్యప్రదర్శనలతో గ్రామో త్సవం సాయంత్రం 6గంటలకు అమ్మ వారికి చలిపిండి, పానకాలు, సా యంత్రం 7గంటలకు పూలంగి సేవతో అలంకరి స్తా రని తెలిపారు. రాత్రి 10గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలో భా గంగా పాట కచ్చేరి, 1గంటల నుంచి శ్రీ అమ్మవారు సింహ వాహనంపై గ్రామోత్సవ ఊరే గింపులో భాగంగా మంగళవాయిద్యాలు తప్పెట్లు, కేరళ బ్యాండ్ బృందం వారిచే సంగీతాలు బాణసంచాతో భక్తుల దైవసం కీర్తనలతో ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఈ అవకాశం ఉపయోగించుకుని దైవ కృపకు పాత్రులు కావాలని కోరారు.



## పల్లిపాడు డైట్ కళాశాలలో ఆరోగ్య పరీక్షలు

**ఇందుకూరుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** మండలంలోని పల్లిపాడు ప్రభుత్వ డైట్ కళాశాలలో శనివారం ఛాత్రోపాధ్యాయుల ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 2021-23 బ్యాచ్ శిక్షార్థులకు జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే.సుచిత్ర పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫైనల్ పరీక్షలు వ్రాసే ముందు వైద్య పరీక్షలు జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ వైద్యులచే చికిత్స అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వరరావు, ఉపన్యాసకులు డి.నరసింగరావు, కే.విజయచంద్ర, ఎస్‌బీ దాస్, ఎన్ శివ, కే.షఫీ, అహ్మద్, సి.సోమేశ్వర్, వైద్య సిబ్బంది ఎం.కలమ, కేవి వరప్రసాద్, ఎన్.దేవకుమారి, టి.రమాదేవి, ఎన్ వనజ, బోధనేతర సిబ్బంది, ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్షిణీ-దినేష్‌లకు రాజేష్ ఆశీస్సులు

**కందుకూరు ఆగస్టు 19, ప్రభాతవార్త** : కందుకూరు పట్టణంలోని 25వవార్డుకు చెందిన తెదేపా నేత పెంట్రాల సుబ్బారావు సుజాత కుమార్తె వర్షిణి వివాహనిశ్చితార్ధ కార్యక్రమాన్ని కందుకూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ హాజరైనారు. నూతన వధూవరులు వర్షిణి- దినేష్‌లను ఆశీర్వదించారు. అనంతరం గుడ్లూరు తెదేపా నాయకులు సాదినేని ప్రదీప్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## ఎల్‌ఆర్ అగ్రహారం సర్పంచ్ గా మంగళ తిరుమల

**వరికుంటపాడు, ఆగష్టు 19 ,ప్రభాతవార్త :** జలదంకి మండలం లింగరాజు అగ్రహారం గ్రామ పంచాయతీకి శనివారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మంగళ తిరుమల విజయం సాధించారు. గత సర్పంచ్ పరుసు శంకరయ్య అకాలమృతి తో ఎన్నిక అనిర్వాయంఅయింది. ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచారు. 88 ఓట్లతో మంగళ తిరుమల విజయ దుందుభి మోగించారు. ఆయన సమీప అభ్యర్థులైన పరుసు వెంకమ్మకు 359 ఓట్లు రాగా, మేకా కిరణ్ కు 305 ఓట్లు ,మంగళ తిరుమల కు 447 ఓట్లు పడ్డాయి. దీంతో ఆయన గెలుపు ఖరారైంది. ఈ మేరకు డిక్లరేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసాద్ మంగళ తిరుమల కు అందజేశారు. కాగా సర్పంచ్ గా ఎన్నికైన మంగళ తిరుమల టిడిపి మద్దతుదారుడు కావడం విశేషం. ఓటమి చవి చూసిన పరుసు వెంకమ్మ, మేకా కిరణ్ లు వైసిపి మద్దతుదారులు కావటం గమనార్హం. మంగళ విజయంతో టిడిపి శ్రేణులు సంబరాలల్లో మునిగిపోయారు. అలాగే మండలంలోని వేములపాడు పంచాయతీ 7వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో పోట్లూరి ఆదిలక్ష్మి గెలుపొందింది. ఈమె కూడా టిడిపి మద్దతుదారే కావడం మరో విశేషం.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**వరికుంటపాడు, ఆగష్టు 19 ,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ కు సంబందించి రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని గణేశ్వరపురం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ తెలిపారు. ఈ రైతు భరోసా కేంద్రం పరిధిలో డిఎపి, యూరియా, 20/20/013 ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ ,ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం డిఎపి ధర 1350 రూపాయలు ,యూరియా ధర 266 రూపాయలు, 20/20/013 ధర 1200 రూపాయలు అని కాబట్టి అవసరమైన రైతులు ఆర్‌బికె కేంద్రంలో సంప్రందించి, తీసుకువెళ్ళవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలనీ విఎఎ పవన్ కోరారు.

## వరికుంటపాడు పంచాయతీ కార్యదర్శిగా హరి

**వరికుంటపాడు, ఆగష్టు 19 ,ప్రభాతవార్త :** వరికుంటపాడు మేజర్ పంచాయతీ ఇన్‌చార్జీ కార్యదర్శిగా బద్దిపూడి హరి శనివారం భాధ్యతలు స్వీకరించారు. ఆయన మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరికుంటపాడు పంచాయతీ ఇన్‌చార్జీగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరి అందేలా చూస్తానన్నారు. సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ సహాయ, సహాకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యమములో సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ ,విఎఎ చంద్రశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ షంషీర్ తదితరలు పాల్గొన్నారు.

## వాలంటీర్ కుటుంబ సభ్యులకు సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**అనుమసముద్రంపేట, ఆగస్ట్19 ప్రభాత వార్త:** మండలంలోని అనుమసముద్రంలో వాలంటీర్‌గా విధులు నిర్వ హిస్తూ అకాలమృతి చెందిన కప్పల బాబు కుటుంబ సభ్యులకు శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 5లక్షల రూపాయలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఏఎస్‌పేట మండల కోఆప్షన్ సభ్యు లు సయ్యద్ సందాని బాషా వాలంటీర్ మృతి గురించి వారి కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే మేక పాటివిక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు స్పందించిన ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సిఎం నిధి నుండి 5లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈచెక్కును శనివారం మర్రి పాడు మండలం లోని బ్రాహ్మణపల్లిలో మేకపాటి స్వగృహంలో కప్పలబాబు కుటుంబసభ్యులకు 5లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అందుకు బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎస్‌పేట మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాషా, అనుమసముద్రం ఉపసర్పంచ్ షేక్ షెరాజ్‌అలీ, యువ నాయకుడు పఠాన్ దావూద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్యాధికారికి సన్మానం

**అనుమసముద్రంపేట, ఆగస్ట్19 ప్రభాతవార్త:** 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ఉత్తమ పశువైద్యాధికారిగా అవార్డు అందుకున్న డాక్టర్ అన్నారేని, మండల స్థాయి అవార్డ్ అందుకున్న యానిమల్ హాస్బెండ్రీ అసిస్టెంట్ ఎస్.డి.మసూద్‌లను ఏఎస్‌పేట సర్పంచ్ తాజున్నీసాజిలానీ బాషా , వైసిపి నాయకులు షేక్ జిలానీబాషా , పంచాయతీ కార్యదర్శి యస్దాని, మాజీ ఎంపిటిసి సభ్యులు షబ్బీర్‌బాషా నాయబ్, వసీంలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



## ప్రయాణీకుల వసతి గృహం ప్రారంభం నేడు

**వింజమూరు, ఆగస్ట్19 ప్రభాతవార్త:** వింజమూరులోని నడిమూరులో ప్రయాణీకుల కోసం యల్లాల చిన వెంకటరెడ్డి-పుల్లమ్మ దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారులు ప్రయాణీకుల వసతిగృహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఈవసతిగృహాన్ని ఆదివారం ప్రారంభిస్తామని వారి కుమారులు యల్లాల శ్రీనివాసులురెడ్డి, రఘురామిరెడ్డి, వై.వి.రామిరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం ప్రయాణీకులు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ షెల్టర్ నిర్మించామన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

**వింజమూరు, ఆగస్ట్19 ప్రభాతవార్త:** వింజమూరు లోని వింజ మూరు-1, 2 సచివాలయాల పరిధిలో సోమవారం గడపగప డకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబ డుతుందని ఎంపిడిఓ రాజేష్ తెలిపారు. కావున అన్ని శాఖల అధికారులు తమతమ శాఖల ప్రగతి నివేదికలతో కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు వారికి కేటాయించిన సిబ్బందిని సమన్వయం చేసు కుంటూ ఇప్పటికే సిద్ధంచేసిన కరపత్రాలను వాలం టీర్లవారీగా ఆయా ప్రాంతంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వంలో అందజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు , ఎంపిపి , మండల ఉపాధ్యక్షులు , ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్, వార్డు సభ్యులు నామినేటెడ్ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.



## ప్రశాంతంగా వార్డు ఎన్నికలు

**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచా యతీకి సంబంధించి 2వ వారునడ ఎన్నికను శనివారం పట ష్టమైన బం దోబస్తు మధ్య నిర్వహించారు. మొత్తం ఈ వార్డుకు సంబంధించి 331 ఓట్లు ఉండగా అందులో 242 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. పోల్ అయిన ఓట్లలో రామిశెట్టి రాజేశ్వరికి 133, చిట్టంశెట్టి పద్మకు 107 ఓట్లు వచ్చాయి. పోల్ అయిన ఓట్లలో 2 ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారి గుర్తించారు. ఈ పోటీలో టీడీపీ మద్దతుతో నిలిచిన ఆర్. రాజేశ్వరికి గెలుపొందిన ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , పంచాయతీ ఏఈ పరమేశ్వరలింగం అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ కె. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.



## నేడు నెల్లూరులో మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ

**నెల్లూరుటౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహిం చనున్న మాదిగల రాజకీయ చైతన్య ర్యా లీ జరుగుతుందని సీమాంధ్ర ఎమ్మా ర్పీయస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంది టి సుబ్బయ్య మాదిగ తెలిపారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవ న్‌లో శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాదిగల రాజకీయ ప్రాధా న్యత కోసమే తమ పోరాటమన్నారు. మాదిగలను జిల్లాలో ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకకుంటున్నారని, నామినేటెడ్ పోస్టులు, ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను మాత్రం ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని ఈ సారి నెల్లూరు జిల్లాకు చెందిన మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలకు కనువిప్పు కలగాలన్న ప్రధాన లక్ష్యంతోనే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీ నగరంలోని ఏబీఎన్ కాంపౌండ్ నుంచి ప్రారంభమై వీఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరావు, కనకేశ్వరరావు, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి బహుమతులతో స్వాగతం



**బుచ్చి ఆగస్టు 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి కోవూరు ఎపిఎం వెంకటస్వామి ప్రత్యేకమైన మెటీరియల్‌తో తయారు చేసి విఘ్నేశ్వరుడి బొమ్మను ఆయన కుటుంబసభ్యులతో కలిసి బహుకరించారు. అలాగే వ్యవసాయ మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డికి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డికి, నాయకులు ఘనస్వాగతం పలికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ,తహసిల్దారు సుధీర్‌బాబు, ఎంపిడిఒ పెంచలశ్యామ్, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, మండలాద్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు , నగరపాలక పంచాయితీ వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ,వైస్ చైర్మన్, షేక్ షాహుల్, నగర అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, ఎపిఎం లలితారెడ్డి కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, రాచూరు సత్యనారా యణ,శ్రీదేవి,ఇన్నమూరి నరసింహరావు, జైరామిరెడ్డి,కావలి వెంకటేశ్వర్లు, తెల్లనాకుల ఆదినారాయణ,రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య,కౌన్సిలర్ కంతా అనంత`మ్మ,వైసి పినాయకులు,సచివాలయం సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.ఎస్ఐ వీరప్రతాప్ బందోబస్తు నిర్వహించారు.




# విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**కావలి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త** విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేయాలని కావలి డివిజన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి కె. సుధాకర్ తెలిపారు. కావలి కోఆపరేటివ్ కాలనీలోని ప్రభుత్వ బిసి బాలుర కళాశాల వసతి గృహంలో శనివారం వసతి గృహ సంక్షేమాధికారి బి.శ్రీకాంత్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు అమ్మవడి ఎవరికైనా పడకుండా వుంటే ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలని తెలిపారు. ఏదైనా సమస్యలు వుంటే మా దృష్టికి తీసుకువస్తే పరిశీలిస్తామన్నారు. విద్యార్థులకు వసతి దీవెన, విద్యాదీవెనతో పాటు విదేశీ విద్యాదీవెన కూడా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎంబిబిఎస్, ఎంఎస్, ఇంజనీరింగ్, ఎంబిసి ఏదైనా కోర్సులు చేయాలంటే మొదటి 100 ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులకు ఫీజు రాయితీ కోటి 25 లక్షల వరకు ప్రభుత్వం భరాయించి చదివించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు విదేశీ విద్యను చదివే దానికి అర్హత ప్రమాణాలు సాధించే విధంగా రాణించి మంచి మార్కులు తెచ్చుకొని అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా ప్రతి నెల ఒకసారి వారి బిడ్డల క్రమశిక్షణ, నైపుణ్యాన్ని, చదువు పట్ల తీసుకుంటున్న శ్రద్ధను తెలుసుకోవాలన్నారు. వసతి గృహ సంక్షేమాధికారి, విద్యార్థులు అవినాభావ సంబంధంతో మెలిగితే విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహ సంక్షేమాధికారి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సంక్షేమాధికారికి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన తల్లిదండ్రులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిసి బాలుర హాస్టల్ 2 వార్డెన్ చలపతి, విద్యార్థుల తల్లిదండ్రులు 40 మందికిపైగా పాల్గొన్నారు.

## ఓటుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



**నెల్లూరు ఆగస్టు 19, ప్రభాతవార్త–వైద్యం** మీరు ఆలోచించి వేసే ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహద పడు తుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొ న్నారు. శని వారం నగరంలోని 13వ డివిజనులోని యలమవారిదిన్నెలో నారాయణ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. నారాయణ మాట్లాడుతూ నగరంలో 28 డివిజన్లలో248 బూత్‌లు ఉన్నాయని, ప్రతి బూత్`లోనూ బీఎల్‌ఏ, బిఎల్‌ఓలు కలిసి ఓటర్ వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే 13వ డివిజన్లలో నేను స్వయంగా ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్నానని తెలిపారు. ఈ వెరిఫికేషన్‌లో కొన్ని డిలే టింగ్, డెత్‌లు వచ్చాయన్నారు. ఓటరు వెరిఫికేషన్‌లో అధికారులందరూ నిస్పక్షపాతంగా వ్యవహరించాలని నారాయణ విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు హక్కుతో తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారిగా కందుకూరి సత్యనారాయణ



**కావలి, ఆగస్టు 19 ప్రభాతవార్త** కావలికి చెందిన కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, కేంద్ర కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మినిస్ట్రీస్ సభ్యులు, ఆర్యవైశ్య రాష్ట్ర నేత కందుకూరి వెంకట సత్యనారాయణను బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారిగా నియమించారు. బిజెపి క్రమశిక్షణా కమిటీ సభ్యులుగా కొనసాగుతున్న ఆయనకు ఆ పార్టీ స్టేట్ బాడీలో నూతనంగా ఈ పదవిని కట్టబెట్టారు. కావలికి చెందిన కందుకూరి సత్యం దేశ స్థాయికి ఎదగడం చెప్పుకోదగ్గ విశేషం. కావలి పట్టణ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆలయ నిర్మాణానికి కోటి రూపాయలు విరాళం ఇచ్చి వైశ్యుల మన్ననలు పొందారు. ఈ ఆలయానికి శాశ్వత గౌరవాధ్యక్షులుగా కందుకూరి కొనసాగుతున్నారు. బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారిగా కందుకూరిని నియమించడంతో బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు, పట్టణంలోని వివిధ రంగాల ప్రముఖులు శనివారం అభినందనలు తెలిపారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**కావలి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త** కావలి పట్టణం కలుగోళమ్మపేటకు చెందిన కోటా శ్రీనివాసరావు స్కూటిపై వెళుతుండగా ముసునూరు టోల్‌ప్లాజా వద్ద లారీ వెనుక నుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి.కావలి ట్రంకురోడ్డులో శ్రీ శ్రీనివాసా బుక్ షాపు యజమాని కోటా శ్రీనివాసరావు(61) శనివారం ఉదయం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని తిరిగి స్కూటిపై వస్తుండగా ముసునూరు టోల్‌ప్లాజా వద్దకు వచ్చే సరికి నెల్లూరు నుండి వస్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. శ్రీనివాసరావుకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మేనల్లుడు పబ్బిశెట్టి వెంకట సురేష్‌కుమార్ తండ్రి వెంకట సుబ్బారావు కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చారు. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపంచనామాకు కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## పార్టీ విజయానికి బూత్ కమిటీలే కీలకం



**నెల్లూరు ఆగస్టు 19, ప్రభాతవార్త–వైద్యం:** రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి బూత్ కమిటీలే కీలకమని, బూత్ కమిటీలు క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల కష్టసుఖాలు, కన్నీళ్ళు అన్ని నాకు తెలుసన్నారు. పార్టీ గెలుపుకోసం కష్టపడే ప్రతి కార్యకర్తకి తోడుగా ఉంటానన్నారు. రానున్న రోజుల్లో రూరల్‌లో టీడీపీలోకి భారీ చేరికలు ఉండబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాచమల్లు శ్రీనివాసులురెడ్డి, దొడ్డపనేని రాజానాయుడు, రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి రమేష్‌చౌదరి, టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు నావూరు శైలేంద్రబాబు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు బద్దెపూడి రవీంద్ర, నెల్లూరు మురళినాయుడు, కే వెంకటసాయిబాబా, ఎం రఘు, జలదంకి సుధాకర్, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, రూరల్ మహిళా అధ్యక్షురాలు కే వనజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో నా భూమి, నా దేశం కార్యక్రమం



**అల్లూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలో అల్లూరు బాపూజీ పార్కు నందు నా భూమి, నా దేశం, నేల తల్లికి నమస్కార కార్యక్రమాన్ని శనివారం కమిషనర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నా భూమి,నా దేశం, నేల తల్లికి నమ స్కారం, వీరులకు వందనం శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాద్‌కీ అమృత్ ఉత్సవాలలో భాగంగా దేశభక్తిని పెంపొందించేందుకు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటున్నామన్నారు.అనంతరం స్వాతంత్ర సమరయోధురాలు నూకలపాటి రామమ్మ ఇంటికి వెళ్లి ఆమెను ఘనంగా సన్మానించారు.సిద్దార్ధ స్కూలు కరస్పాండెంట్ హనుమత్‌చార్యులు, పంచాయతీ సెక్రటరీ పెనుకొండయ్య, అనిత, సచివాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై రైతుల్లో అవగాహన పెంచాలి



**పాటూరు( కోవూరు ), ఆగస్టు 19 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తు సీజన్‌లో వచ్చే పశు వ్యాధులపై రైతుల్లో అవగాహన పెంచేలా రైతుభరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న పశు సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలోని రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు రైతులకు సంబంధించి పశువులకు ఏమైనా ఇబ్బంది కరమైన పరిస్థితులు వస్తే మొబైల్ పశు సంచార సేవలను వారిలో అవగాహన పెంచి వాటిని వారు ఉపయోగించుకునేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా బ్లూసెల్లా , లంపీ స్కిన్ వ్యాధులపై పశు రైతులకు అవగాహన కల్పించి సకాలంలో టీకాలు వసేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## సొసైటీ సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘం ప్రాంగణంలో శనివారం బాపట్లకు చెందిన కళాజాతా బృందం వారిచే సహకార బ్యాంక్ సేవలను ఏ విధంగా రైతులు ఉపయోగించుకోవాలో గేయ రూపంలో లయబద్ధంగా సభకు వివరించారు. సహకార బ్యాంక్ అందిస్తున్న సేవలను గేయ రూపంలో అందించి సభను అలరింపజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా ఇప్పటికే రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా సొసైటీలో ఏరానపటు చేసిన బ్యాంక్ ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఖాదారులైన రైతులకు బ్యాంక్‌లో ప్రత్యేకంగా లాకర్ సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కోట్లాది రూపాయల మేర రైతులకు రుణాల రూపంలో అందించడం జరిగిందని రుణాలు రికవరీ కూడా నూరుశాతం ఉందన్నారు. అనంతరం సహకార శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డీఎల్‌సీవో తిరుపాల్‌రెడ్డిలను సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాతువా, పూలమొక్కతో సత్కరించారు. సొసైటీ డైరెక్టర్లు అంబటి ప్రసాద్, గుణ్ణం జనార్థన్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, రైతులు ఉన్నారు.

## ఉత్కంఠ పోరులో విజయం సాధించిన రవీంద్ర

**కొండాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని సాయిపేట పంచాయతీలో శనివారం జరిగిన 3వ వార్డు ఉప ఎన్నికలలో రవీంద్ర 65 ఓట్ల మెజార్టీతో తన సమీప అభ్యర్ది తురకా అంకబాబుపై విజయం సాధించారు. టిడిపిలోని రెండు వర్గాల మధ్య ఉత్కంఠ పోరు జరిగింది. వార్డులో మొత్తం 340 ఓట్లు వుండగా అందులో 251 ఓట్లు పోలయ్యాయి. ఇందులో వైసిపి బలపరిచిన బండారు తిరుపతయ్యకు 20 ఓట్లు రాగా, తెలుగుదేశం పార్టీలోని కుంకు బలపర్చిన తురక అంకబాబుకు 81 ఓట్లు, వల్లూరు వర్గం బలపరిచిన సానంగుల రవీంద్రకు 146 ఓట్లు వచ్చాయి. వల్లూరు వర్గం బలపరిచిన సానంగుల రవీంద్ర 65 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ మేరకు ఎన్నికల అధికారి రవీంద్రకు దృవీకరణ పత్రం అందజేశారు. మండలంలో 3 వార్డులకు ఎన్నికలు జరగాల్సి వుండగా గానుగపెంట, శెట్టిపాళెం గ్రామాలలో ఏకగ్రీవమయ్యాయి.

## టాస్‌లో విజయంసాధించిన వైకాపా అభ్యర్ధి

**చేజర్ల,ఆగస్ట్19ప్రభాతవార్త:** మండలం పాతపాడులో శనివారం 5వ వార్డుకు ఉప ఎన్నిక నిర్వ హించారు. 5వ వార్డు వైకాపా వార్డు మెంబర్ మృతి చెందడంతో ఈ ఉప ఎన్నికను నిర్వహించారు. 5వ వార్డుకు వైకాపా అభ్యర్థిగా షేక్ మస్తానమ్మ, టిడిపి అభ్యర్థి గా షేక్ బాబాసాహెబ్ పోటీలో నిలిచా రు.ఎన్నిక జరగ్గా మొత్తం 72ఓట్లు ఉండగా 64ఓట్లు పోలయ్యాయి. ఇరుపార్టీలకు సమానంగా ఓట్లు రావడంతో అధికారులు టాస్ వేశారు. టాస్ వేయగా వైకాపా అభ్యర్థి విజయం సాధించారు. సంగం సిఐ రవినాయక్ గట్టిబందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

## తెదేపానేత రాజేష్ విరాళం రూ.50వేలు



**కందుకూరు ఆగస్టు 19, ప్రభాతవార్త :** కందుకూరు మండలం మోపాడు గ్రామంలో శివాలయంలో పూ జారిగా పని చేస్తున్న పంతులుగారు గత కొంతకాలంగా స్వగృహం లేక ఇబ్బందిపడుతున్నాడు.ఈ సమాచారం తెలుసుకున్న తెదేపా నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందులో బాగంగా రూ.50వేలును విరాళంగా ప్రకటించారు.ఈ మొత్తాన్ని శనివారం రాజేష్ కందుకూరులోని రాజేష్ కార్యాలయంలో సంబందితులుకు అందచేశారు. దీంతో పంతులు కుటుంబీకులు రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పలువురు తెదేపా నేతలు, రాజేష్ ముఖ్యఅనుచరులు పాల్గొన్నారు.

## వైభవంగా నూతన ధ్వజస్తంభం ఊరేగింపు

**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఆలయంలో నూతనంగా ప్రతిష్టించేందుకు కొత్త ధ్వజస్తంభాన్ని స్థానిక సాయిబాబా గుడి ప్రాంతం నుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జేజే ధ్వనుల మధ్య ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి,ఆలయ ప్రధాన రుత్వికులు శ్రీకాంత్ స్వామి, అధిక సంఖ్యలో భక్తులు ఉన్నారు.

## సహకార సొసైటీలు తమ వ్యాపార లావాదేవిలను విస్తరింపచేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ వ్యాపార లావాదేవిలను మరింత విస్తరింపజేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సహకార శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం సహకార సంఘాలు పాలనా నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యవస్థకు వందేళ్లకు పైగా చరిత్ర ఉందన్నారు. ఈ వ్యవస్థను కాపాడుకోవడమే కాకుండా తాము చేస్తున్న వ్యాపారాలను రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే రీతిలో తమ సేవలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు అన్ని విధాల చేదోడువాదోడుగా ఉండడమే కాకుండా వారిలో నమ్మకం పెంచడమే కాకుండా పారదర్శకత, జవాబుదారీతనం తప్పక ఉండాలన్నారు. సహకార వ్యవస్థ పునాదులు బలంగా ఉండాలని ఇందుకు మూలాలు మరింత పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రదానంగా ఈ సంఘాలు తమ వ్యాపార లావాదేవిలను విస్తృతన చేసేందుకు అవసరమైతే బయిలాలు కూడా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోవూరు మండలంలో ఉన్న ఈ పడుగుపాడు సహకార సొసైటీ జిల్లాలో కాక రాష్ట్రానికే ఆదర్శం కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కేవలం రైతులకు రుణాలు ఇచ్చే సంఘంగా కాకుండా పెట్రోల్ బంక్ జనరిక్ మందులు, ఎరువులు, పురుగుమందులు, ఇతరత్రా ప్రజలకు ఉపయోగపడే రీతిలో తమ సేవలను మరింత పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం సహకార సొసైటీలు ముందంజలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం సహకార వ్యవస్థలో గవర్నమెంట్ ఎలక్ట్రానిక్ మార్కెట్ సంబంధించిన యాప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో వస్తువులు బయట ధర కంటే తక్కువగా ఉంటాయని, ఇందులో సహకార సంఘాలు కూడా చేరవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. డీఎల్‌సీవో తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సొసైటీల్లో మీసేవ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో గల అన్ని సంఘాల్లో ఈ సేవలు లభించేలా ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి సొసైటీ కేవలం రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా రైతులకు ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, జనరిక్ మెడిసిన్ కేంద్రాలు, పెట్రోల్ బంక్ ఏర్పాట్లపై దృష్టి సారించి తమ లావాదేవిలను మరింత పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు అంబటి ప్రసాద్, గుణ్ణం జనార్థన్, సొసైటీ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, రైతులు ఉన్నారు.

## ఉప ఎన్నికల్లో టిడిపి విజయం

**ఉలవపాడు, ఆగస్టు19, ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూరు పంచాయతీ 5వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్ధి విజయం సాధించారు.ఉదయం 7గంటలకు ఎన్నికలు ప్రారంభించి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కందుకూరు సర్కిల్ ఇన్స్పక్టర్ నఫీజ్‌భాషా పర్యవేక్షణలో ఉలవపాడు ఎస్సై బాజిరెడ్డి తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ వార్డులో మొత్తం 156ఓట్లు ఉండగా 127ఓట్లు పోలైయ్యాయి.ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం వైసీపీ బలపరిచిన అభ్యర్థి మెండా శ్యామలపై టిడిపిని బలపరిచిన అభ్యర్థి చిరుతోటి కోటేశ్వరరావు రెండు ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.అనంతరం ఎలక్షన్ ఆఫీసర్ బి.శ్రీనివాసులు,ఎంపీడీవో ఎల్.చెంచమ్మ,డిక్లరేషన్ పత్రాన్ని గెలుపొందిన అభ్యర్థికిఅందించారు.మండల తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.